ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్మార్ట్ ఎడిషన్ Evening 6PM
సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 140 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-   గురువారం 26 డిసెంబర్ 2024
RNI No: APTEL/2023/87888   Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# సీఎం రేవంత్ రెడ్డితో భేటీకి

## హాజరైన సినీ ప్రముఖులు వీళ్లే..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. సుమారు 50 మంది సినీ ప్రముఖులు అక్కడికి వచ్చారు.



**హైదరాబాద్, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సీఎంతో సమావేశ-మయ్యారు. సుమారు 50 మంది సినీ ప్రముఖులు అక్కడికి వచ్చారు.ఈ భేటీకి 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె.ఎల్. నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ - అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ - భూషణ్ ఉన్నారు.దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేంద్రప్రసాద్ తోపాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు.

# రాకాసి అలలు వెంబడిస్తుంటే.. వెస్పాపై వెళ్లి..!

సునామీ అలల నుంచి ఓ కుటుంబాన్ని వెస్పా స్కూటర్ గట్టెక్కించింది. 20 ఏళ్ల నాటి ప్రకృతి విపత్తులో ఓ కుటుంబానికి మిగిలిన జ్ఞాపకమిది.



**డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** 2004, డిసెంబర్ 26 ఉదయం.. క్రిస్మస్ సంబరాలు చేసుకొని ప్రపంచం నిద్రలేస్తోంది. కానీ వారిక తెలీదు తమ ఆనందాలు ఆవిరికాబోతున్నాయని. రాకాసి అలలు తమ వారిని లాక్కెళ్లిపోతుందని. కానీ ఓ కుటుంబాన్ని మాత్రం ఇంట్లో పక్కన పడేసిన వెస్పా స్కూటర్ కాపాడింది. ఆ సునామీ విపత్తు నుంచి బతికిబయటపడిన శ్రీసా కుమార్ స్టోరీ ఆ సమయంలో నికోబార్ దీవుల్లోని కార్ నికోబార్ లోని భారత వైమానిక దళానికి చెందిన బేస్ లో శ్రీసా కుమార్ విధులు నిర్వర్తిస్తున్నారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న సముద్రం ఆ రోజు ఉదయం ఉగ్రరూపం చూపించింది. సునామీ ఉధృతికి అలలు ఎగిసిపడుతున్నాయి. ఏదో పెద్ద విపత్తే ముంచుకొస్తుందని గుర్తించారు కుమార్. తన భార్య, పిల్లలతో వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవడం సరైందని గ్రహించారు. తన క్వార్టర్స్ బయట ఉన్న వెస్పా స్కూటర్పై భార్య పిల్లలతో కలిసి అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయారు.అప్పటికే మొదటి అల ఆ బేస్ను తాకినా అక్కడున్న వారిమీద ప్రభావం చూపలేదు. దాంతో మరో అల వచ్చేలోపు ఎత్తైన ప్రదేశానికి వెళ్లడానికి కుమార్ కుటుంబానికి కొన్ని సెకండ్ల సమయం లభించింది. స్కూటర్ వెనక ఇద్దరు పిల్లలు, భార్య ప్రాణభయంతో బిగుసుపోయి ఉండగా.. మరో ఏడుగురితో కలిసి కుమార్ ఎత్తైన ప్రదేశానికి వెళ్లారు. అంతలోనే మరోపక్క బేస్ను అల చుట్టేయడంతో 100 మందివరకు ప్రాణాలు కోల్పోయారు. తమ కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి చేర్చిన తర్వాత మిగిలిన వారిని కాపాడటానికి దిగువ ప్రాంతానికి వెళ్లినట్లు కుమార్ గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత సముద్రం సద్దుమణిగేవరకు ఆ ఎత్తైన ప్రాంతంలో కొబ్బరికాయలే తమ కడుపునింపాయని చెప్పారు. డిసెంబర్ 26 వస్తుందంటే.. ఆనాటి గుర్తులు తనను చుట్టుముట్టేస్తాయని చెప్పారు. ఉద్యోగం నుంచి రిటైర్ అయిన ఆయన కేరళ లో ఉంటున్నారు.

# గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

గ్రూప్-1 పరీక్షపై పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.



**హైదరాబాద్, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** గ్రూప్-1 పరీక్షపై పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. రిజర్వేషన్లు తేలేంతవరకు గ్రూప్-1 ఫలితాలు ప్రకటించవద్దని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. వాదనలు విన్న ధర్మాసనం.. పిటిషన్లను కొట్టివేసింది.

# విద్యుత్ భారం మోపాలని ఈఆర్సీకి సిఫార్సు చేసింది జగన్ కాదా?: మంత్రి గొట్టిపాటి

వైకాపా పెంచిన విద్యుత్ ఛార్జీలకు వాళ్లే ధర్నాకు పిలుపునివ్వడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.



**అమరావతి, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** వైకాపా పెంచిన విద్యుత్ ఛార్జీలకు వాళ్లే ధర్నాకు పిలుపునివ్వడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రపంచంలో ఈ త-రహా వింత పోకడ ఎక్కడా చూసి ఉండమని ఎద్దేవా చేశారు. జగన్ ఇంటి ముందు ధర్నా చేయాలని.. కలెక్టరేట్లలో కాదని చెప్పారు."ప్రజలపై విద్యుత్ భారం మోపాలని ఈఆర్సీకి సిఫార్సు చేసింది జగన్ కాదా? గతంలో తెదేపా ప్రభుత్వం రాష్ట్రానికి మిగులు విద్యుత్ ఇచ్చింది. విద్యుత్ రంగ వ్యవస్థలను జగన్ ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసు. అనుయా-యులకు దోచి పెట్టేందుకు అధిక ధరలతో కొనుగోళ్లు చేశారు. రాష్ట్రాన్ని రివర్స్ పాలనతో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లారు" .

# ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటం : సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి

మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాల పునాదులపై సీపీఐ ఆవిర్భవించిందని సీపీఐ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాల పునాదులపై సీపీఐ ఆవిర్భవించిందని సీపీఐ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి అన్నారు. పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ ప్రజల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేస్తోందని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఇంకా అమలు కావడం లేదని తెలిపారు. భూములు, కార్మికుల హక్కులు సీపీఐ పోరాటం వల్లే వచ్చాయని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికే ప్రమాదం వచ్చిపడిందని విమర్శించారు.మహిళలు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయి: అజీజ్ పాషాదేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు పండగ చేసుకుంటున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా అన్నారు. కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించి నేటికీ వందేళ్లు అవుతోందని చెప్పారు. భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీది ప్రముఖ పాత్ర అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించినట్లు వివరించారు. రాజ్యసభ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ భాజపా కార్యకర్తల్లా తయార-య్యారని విమర్శించారు. దేశంలో మహిళలు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని మండిపడ్డారు. ఏడాది పాటు పార్టీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తామని.. ముగింపు కార్యక్రమాన్ని ఖమ్మంలో

# పులివెందులలో జగన్ పర్యటన

## ..కార్యకర్తల మధ్య తోపులాట

వైకాపా అధినేత జగన్ కడప జిల్లా పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు.



**పులివెందుల, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** వైకాపా అధినేత జగన్ కడప జిల్లా పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ జిల్లాల నుంచి పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. తోపులాట జరగడంతో కార్యకర్తలను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఈ ఘటనలో కార్యాలయం కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. జగన్, ఎంపీ అవినాష్రెడ్డి కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

# అల్పపీడనం ప్రభావం.. గంటకు 65 కి.మీ. వేగంతో గాలులు: విశాఖ వాతావరణ కేంద్రం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. బలహీనపడి అల్పపీడనంగా మారిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సుధావల్లి తెలిపారు.



**విశాఖ, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. బలహీనపడి అల్పపీడనంగా మారిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సుధావల్లి తెలిపారు. దీని ప్రభావంతో 1.5 కి.మీ. మేర ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వచ్చే 24 గంటలు నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొన్నారు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సీఎం పదవినే వద్దనుకున్నా.. కారణమదే: సోనూసూద్ ఆసక్తికర వ్యాఖ్యలు


**సీఎం, డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడిగా అవకాశాలు లభించినా వాటిని తాను తిరస్కరించినట్లు బాలీవుడ్ నటుడు సోనూసూద్ వెల్లడించారు.**



బాలీవుడ్ నటుడు సోనూసూద్ కీలక విషయాలు వెల్లడించారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు చేపట్టే అవకాశాలు వచ్చినట్లు తెలిపారు. అయితే.. వాటిని తానే తిరస్కరించినట్లు పేర్కొన్నారు. వాటిలో ముఖ్యమంత్రి పదవి కూడా ఉన్నట్లు చెప్పారు. అందుకు కారణాలను కూడా ఆయన వివరించారు."దేశంలోనే మంచి పేరున్న కొందరు.. సీఎం బాధ్యతలు చేపట్టాలి అంటూ నాకు అవకాశం ఇచ్చారు. కానీ, నేను దాన్ని తిరస్కరించా. దీంతో డిప్యూటీ సీఎం, రాజ్యసభ ఆఫర్లు కూడా ముందుంచారు. రాజకీయాల్లో ఉంటే దేని కోసం మనం పోరాడాల్సిన అవసరం లేదని చెప్పారు. అయితే.. వారిచ్చిన అవకాశాలను స్వీకరించలేకపోయా" అంటూ ఇటీవల ఓ వెబ్సైట్కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు.అది ఎంతో భయపెడుతుంది.."రాజకీయాల్లోకి వస్తే పదవితో పాటు ఇల్లు, ఉన్నత స్థాయి భద్రత, ప్రభుత్వ ముద్రతో ఉన్న లెటర్హెడ్, విలాసాలు ఉంటాయని పలువురు నాతో చెప్పారు. డబ్బు సంపాదించడం లేదా అధికారం కోసం చాలా మంది రాజకీయాల్లోకి వస్తుంటారు. వాటి పట్ల నాకు ఆసక్తి లేదు. ప్రజా సేవ చేయడానికే అయితే.. ప్రస్తుతం నేను అదే పని చేస్తున్నాను. ఎవరికైనా స్వయంగానే సాయం చేస్తున్నాను. దాని గురించి ఎవరినీ అడగడం లేదు. ప్రస్తుతం నేను స్వేచ్ఛగా జీవిస్తున్నా. సాయం విషయంలోనూ అలాగే ఉంటున్నా. ఒక వేళ నేను రాజకీయ నాయకుడిగా మారితే.. జవాబుదారితనంతో వ్యవహరించాల్సి ఉంటుంది. అది నన్ను మరింత భయపెడుతుంది" అని సోనూసూద్ పేర్కొన్నారు."ప్రజాదరణ పొందుతున్న వారు.. జీవితంలో ఎదగడం ప్రారంభిస్తారు. నిజానికి ఎత్తైన ప్రదేశాల్లో ఆక్సిజన్ ఉండదు. మనం ఎత్తుకు ఎదగాలని కోరుకుంటాం. కానీ, అక్కడ ఎంతకాలం ఉ ంటామనేదే చాలా ముఖ్యం" అని అన్నారు. కొవిడ్ సమయంలో వలస కార్మికులకు సోనూసూద్ చేసిన సేవ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో మందిని ఆదుకుంటున్నారాయన. తాజాగా రాజకీయాల్లో కీలక పదవులను చేపట్టడంపై స్పందించి ఈ విషయాన్ని వెల్లడించారు.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- బాక్సింగ్ డే
- 1791 : ప్రోగ్రామబుల్ కంప్యూటర్ ఆవిష్కర్త ఛార్లెస్ బాబేజ్ జననం. (చిత్రంలో)
- 1914 : ప్రముఖ సంఘసంస్కర్త మురలీధర్ దేవదాస్ ఆమ్టే జననం (మ.2008).
- 1925 : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) స్థాపన.
- 1935 : వెస్టిఇండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు రోహన్ కన్హాయ్ జననం.
- 1899 : ప్రముఖ స్వాతంత్ర్య సమర-యోధుడు ఉద్దమ్ సింగ్ జననం (మ.1940)
- 1981 : తెలుగు సినిమా నటి కొమ్మారెడ్డి సావిత్రి మరణం (జ.1937 ).
- 1999 : ప్రసిద్ధ స్వాతంత్ర్య సమర-యోధుడు, పండితుడు భారత 9వ రాష్ట్రపతి శంకర దయాళ్ శర్మ మరణం (జ.1918)
- 2018 : తెలంగాణ రాష్ట్రానికి చెందిన సాహితీవేత్త, రచయిత, బహుభాషావేత్త నోముల సత్యనారాయణ మరణం.



ఛార్లెస్ బాబేజ్



దేవదాస్ ఆమ్టే




రోహన్ కన్హాయ్



ఉద్దమ్ సింగ్



కొమ్మారెడ్డి సావిత్రి



శంకర దయాళ్ శర్మ



నోముల సత్యనారాయణ

## హీరోలను కలిసిన గుకేశ్.. స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన శివకార్తికేయన్..

**యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ఇండస్ట్రీలోని హీరోలను కలిశారు. ఆ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.**



ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్లో లో చరిత్ర సృష్టించిన భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ సినీ హీరోలను కలిశారు. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ నివాసానికి వెళ్లిన గుకేశ్ ఆయనతో కొంత సమయాన్ని గడిపారు. ఆ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకొని ఎంతో ఆనందంగా ఉందన్నారు.తన ప్రతిభతో ప్రపంచాన్ని ఆకర్షించిన గుకేశ్ను రజనీకాంత్, శివకార్తికేయన్లు సన్మానించారు. చెన్నైలో రజనీకాంత్ నివాసానికి వెళ్లిన గుకేశ్ ఆయనతో ప్రత్యేకంగా మాట్లాడారు. రజనీకాంత్ ఒక పుస్తకాన్ని బహుమతిగా అందించారు. ఈ ఫొటోలను పంచుకున్న గ్రాండ్ మాస్టర్.. సూపర్ స్టార్కు ధన్యవాదాలు చెప్పారు. 'మిమ్మల్ని కలిసే అవకాశం ఇచ్చినందుకు, నాతో సమయం గడిపినందుకు ధన్యవాదాలు సర్ అని పేర్కొన్నారు. ఇటీవల 'అమరన్'తో సూపర్ హిట్ను అందుకున్న శివకార్తికేయన్ను కూడా గుకేశ్ కలిశారు. అతడికి శివకార్తికేయన్ ఓ వాచు బహుమతిగా ఇచ్చారు. తన అభిమాన నటుడిని కలిసినందుకు ఎంతో ఆనందంగా ఉందని గుకేశ్ అన్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్గా మారాయి.ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్లో చరిత్ర సృష్టించిన గుకేశ్పై సినీ ప్రముఖులు ఇటీవల ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. అతడిని అభినందిస్తూ ఇండస్ట్రీలోని అగ్ర నటీనటులు పోస్టు పెట్టారు. అలాగే, గుకేశ్ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు ఇష్టమైన సినిమాల గురించి పంచుకున్నారు. "అప్పుడప్పుడు సినిమాలు చూ-స్తుంటా. ఇష్టమైన చిత్రాలు చాలా ఉన్నాయి. తెలుగులో విజయ్ దేవరకొండ నటించిన 'గీత గోవిందం' అంటే ఇష్టం. తమిళంలో సూర్య యాక్ట్ చేసిన 'వారణం ఆయిరం' (సూర్య సన్నాఫ్ కృష్ణన్ తెలుగు టైటిల్). హిందీలో హృతిక్ రోషన్ మూవీ 'జిందగీ నా మిలేగీ దోబారా' అంటే ఇష్టం. హాలీవుడ్లో 'అబౌట్ టైమ్' నచ్చింది" అని చెప్పారు.

## ఓటీటీలోకి రాకింగ్ రాకేశ్ 'కేసీఆర్' మూవీ.. ట్రైలర్ రిలీజ్

**రాకింగ్ రాకేశ్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'కేసీఆర్'. త్వరలోనే ఓటీటీలోకి రానుంది. ఈ సందర్భంగా కొత్త ట్రైలర్ విడుదలైంది.**



రాకింగ్ రాకేశ్ కథానాయకుడిగా నటిస్తూ, నిర్మించిన చిత్రం 'కేసీఆర్' (కేశవ చంద్ర రమావత్). 'గరుడ వేగ అంజి దర్శకత్వం వహించారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా త్వరలోనే ఓటీటీలోకి రానుంది. 'ఆహా' లో ఈ నెల 28 నుంచి స్ట్రీమింగ్ కానున్న సందర్భంగా టీమ్ తాజాగా ట్రైలర్ విడుదల చేసింది.

రిపబ్లిక్ స్పోర్ట్స్

## జడేజా హిందీ ప్రెస్ కాన్ఫరెన్స్.. ఆసీస్ మాజీ ఏమన్నాడంటే.?

**ప్రెస్ కాన్ఫరెన్స్ లో టీమ్ ఇండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజా హిందీలో సమాధానాలు ఇవ్వడం పై ఆసీస్ మీడియా అక్కసు వెళ్లగక్కింది.**



ఆస్ట్రేలియా-టీమ్ ఇండియా మధ్య పోరు అంటే.ఆటతోపాటు ఇతర అంశాలూ చర్చలోకి వస్తుంటాయి. భారత ఆటగాళ్లపై ఆసీస్ మాజీలు ఓ వైపు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటారు. మ-రోవైపు ఆ దేశ మీడియా మనవాళ్లపై అక్కసు వెళ్లగక్కుతూనే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల రవీంద్ర జడేజా ప్రెస్ కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ హిందీలో సమాధానాలివ్వడంపై అక్కడి మీడియా వివాదం సృష్టించే ప్రయత్నం చేసింది. దీనిపై ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ స్పందించాడు.బాక్సింగ్ డే టెస్టు కు ముందు ఇటీవల టీమ్ ఇండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజా తొలి ప్రెస్ కాన్ఫరెన్స్లో మాట్లాడాడు. అయితే.. అందులో హిందీలో సమాధానమిచ్చాడు. దీంతో ఆసీస్ మీడియా ప్రతినిధులు అతడిపై విమర్శలు చేయడం ప్రారంభించారు. దీనిపై క్లార్క్ స్పందిస్తూ.. ఇది తనను ఆశ్చర్యానికి గురి చేయలేదని పేర్కొన్నాడు. గతంలో ధోనీ కూడా మ్యాచ్లకు ముందు ప్రెస్ ముందుకు వచ్చేవాడు కాదని.. సచిన్ విషయంలోనూ అదే జరిగేదని వివరించాడు."ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ విషయంలో పెద్దగా ఏమీ మారలేదు. గతంలో టీమ్ ఇండియా ఆడటానికి ఇక్కడికి వచ్చినప్పుడు.. వారి కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆ టెస్టు సిరీస్ మొత్తంలో ఒక్క ప్రెస్ కాన్ఫరెన్స్లోనూ మాట్లాడలేదు. ఇక సచిన్ మీడియా విషయంలో చాలా పరిమితితో ఉంటాడు. చాలా కాలంగా ఇదే అనుసరిస్తున్నారు వారు" అని క్లార్క్ ఓ క్రీడాఛానల్లో మాట్లాడుతూ విశ్లేషించాడు.ఇక దీనిపై బీసీసీఐ మీడియా టీమ్ కూడా వివరణ ఇచ్చింది. జడేజా బస్సు ఎక్కాల్సి ఉండటంతో.. తదుపరి ఇంగ్లిష్ మీడియాతో మాట్లాడలేకపోయాడని తెలిపింది. మరోవైపు.. జడేజా తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు నిరాకరించాడని అక్కడి స్థానిక మీడియా నిందించింది. ఇక ఆ ప్రెస్కాన్ఫరెన్స్ ఇండియన్ మీడియా కోసమే ఏర్పాటు చేశారని.. అందుకే అన్ని ప్రశ్నలు హిందీలోనే అడిగారని, జడేజా కూడా అదే భాషలో సమాధానాలు చెప్పినట్లు పలువురు చెబుతున్నారు.


## హెూమ్ డెకరేషన్




క్రిస్మస్ రానే వచ్చింది. ఈ ఫెస్టివల్ కోసం ఇంటిని ఎలా అరెంజ్ చేయాలి. ఎలాంటి ఫుడ్స ప్రిపేర్ చేయాలి. మొత్తానికీ ఈ రోజుని హ్యాపీగా సెలబ్రేట్ చేసుకోవాలో తెలుసుకోండి.క్రిస్టియన్స్‌కి అతి పెద్ద పండుగల్లో క్రిస్మస్ ఒకటి. ఈ రోజుని చక్కగా ప్లాన్ చేసుకోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. సంవత్సరం మొత్తానికీ ఈ పండుగ గుర్తుండిపోవాలి. కాబట్టి, సరైన ప్లానింగ్ కచ్చితంగా ముఖ్యమే. ఇంటి ఆర్గనైజింగ్, గెస్ట్‌లు వచ్చినప్పుడు వారికి ఏం వండిపెట్టాలి. ఎలా డెకరేట్ చేయాలి. ఇలా ప్రతీది పర్ఫెక్ట్‌గా ఉండేందుకు ప్లాన్ చేసుకోండి. అందుకోసం.. ఎలాంటి హడావిడి లేకుండా ఎలా ప్లాన్ చేయాలో తెలుసుకోండి.

# క్రిస్మస్ పండుగకి వచ్చిన గెస్టులకి ఈ గిఫ్ట్స్ ఇస్తే ఫిదా అవ్వడం ఖాయం

### ఇంటి డెకరేషన్..



ముందుగా ఇంటిని చక్కగా ముందురోజే క్లీన్ చేయండి. దీనికోసం పెద్దగా హడావిడి అవసరం లేదు. బూజు, దుమ్ము లేకుండా దులపండి.తర్వాత మొత్తం ఓ సారి క్లీన్ చేసి మాప్ పెట్టేయండి. తర్వాత ఇప్పుడు ఇంటిని ఎక్స్‌ట్రా ఫెస్టివ్ లుక్ తీసుకొచ్చేందుకు క్యాండిల్స్, లైటింగ్స్ చాలా ముఖ్యం. ఈ క్యాండిల్స్ సెంటెడ్ అయితే బాగుంటుంది. వాటిని ముందుగానే ఎక్కడ పెట్టాలనుకుంటున్నారో అక్కడ సర్దేయండి. తర్వాత లైటింగ్ పెట్టేసేయండి.

### పూలు, గ్రీనరీ..



పూలు కొంతమంది ప్రిఫర్ చేయరు. కానీ, ఇష్టమైన వారు రెగ్యులర్ ఫ్లవర్స్ కాకుండా నర్సరీ లేదా బొకే షాప్స్ నుంచి ఫ్లవర్స్ తీసుకొచ్చి అరెంజ్ చేయండి. అదే విధంగా, వీలైనంతగా గ్రీనరీ ఉండే చెట్లని మూలమూలల్లో ఉంచండి. దీంతో చూడ్డానికి చాలా బాగుంటుంది. వీటి మీద కాస్తా నీటిని స్ప్రే చేస్తే అవి చూడ్డానికి ఫ్రెష్‌గా ఉన్న ఫీలింగ్ వస్తాయి.

### క్రిస్మస్ ట్రీ, గిఫ్ట్స్..



క్రిస్మస్ పండుగ అనగానే క్రిస్మస్ ట్రీ గుర్తొస్తుంది. దీనిని తీసుకొచ్చి ఇంటి మధ్యలో ఉంచండి. దీనికి మీ క్రియేటివిటీ తగ్గట్టుగా మేకోవర్ చేయొచ్చు. లైటింగ్స్, స్టార్స్, చిన్న చిన్న బొమ్మలు, అంతా సెటప్ చేయండి. ఇక్కడే మీరు గెస్టులకి ఇచ్చే గిఫ్ట్స్ కూడా పెట్టేయొచ్చు. అయితే, ఈ గిఫ్ట్స్ కూడా అందరికీ యూజ్ అయ్యే విధంగా, న్యూ ఇయర్ క్యాలెండర్స్ ఇవ్వడం, లేదా డ్రై ఫ్రూట్స్, క్యాండిల్స్, డైరీస్ ఇవ్వడం ఇలాంటివి ప్లాన్ చేయండి. అందరికీ అవి బాగా నచ్చుతాయి. అన్నీ ముందుగానే ప్యాక్ చేసుకుంటే టైమ్‌కి హడావిడి ఉండదు.

### ఫుడ్స్....



ఫుడ్స్ విషయానికొస్తే కేక్స్ అవి ఇస్తారు ఎలాగూ. వీటితో పాటు హెల్దీగా ప్లాన్ చేసేందుకు పండ్లు, హెూల్ గ్రెయిన్స్‌తో ప్లాన్ చేయండి. కుకీస్, వైన్ ఇలాంటి బదులు హెల్దీ డ్రింక్స్, కుకీస్ ఇవ్వండి. లేదంటే వాటితో కలిపి హెల్దీ ఆప్షన్స్ కూడా ఇవ్వండి.

### డైనింగ్ మీదే సర్దడం..



వచ్చిన వారిని రిసీవ్ చేసుకోవాలనే కంగారులో అన్నీ ఉన్నా కొన్ని వారికి ఇవ్వడం మర్చిపోతుంటారు. అలాంటి హడావిడి లేకుండా ముందుగానే డైనింగ్ టేబుల్ మీద సర్దండి. దీంతో వారికి అన్నీ వండ్డించిన వారవుతారు. డైనింగ్ టేబుల్‌పై కూడా సర్దినప్పుడు అన్నీ ఆర్గ-నైజ్డ్‌గా ఉండేందుకు ప్లాన్ చేయండి. కేక్స్, కుకీస్, ఫ్రూట్స్, మీల్స్ అన్నీ కూడా చక్కగా ఉ ంచండి. మధ్య మధ్యలో కొన్ని ఫ్లవర్స్, క్యాండిల్స్ ఉంచండి. చూడ్డానికి చాలా బావుంటుంది.ఇలా ముందే అన్నీ అరెంజ్ చేసుకుంటే హడావిడి లేకుండా పండుగని ప్లాన్ చేసినవారవుతారు.

హ్యాపీ క్రిస్మస్ అందరికీ..

